పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ ప్రావీణ్య

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, అక్టోబర్ 24 : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పెండింగ్‌లో లేకుండా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఏఈలు రెగ్యులర్‌గా పాఠశాలలను సందర్శించి విద్యుత్, తాగునీటి సరఫరా, టాయిలెట్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయా? లేదా? అని తనిఖీ చేయాలని, ప్రతి పాఠశాలలో వందశాతం పనులు పూర్తి కావాలని ఆదేశించారు. ముందుగా ప్రాధాన్యత పనులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించేలా చూడాలన్నారు. సమావేశంలో డీఈవో వాసంతి, జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత, డీఆర్డీవో నాగపద్మజ, సీపీవో సత్యనారాయణరెడ్డి, ఆర్ అండ్‌బీ ఈఈ సురేశ్ బాబు పాల్గొన్నారు.

ఛాతీ ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

నయీంనగర్ : కేయూ క్రాస్‌రోడ్డు సమీపంలోని ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆస్పత్రిని కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గురువారం సందర్శించారు. ఓపీ విభాగంతో పాటు మేల్, ఫిమేల్ వార్డులు, ఆర్ఐసీయూ, బ్రాంకోస్కోపీ రూమ్, సెమినార్ హాల్‌ను పరిశీలించారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, కావాల్సిన సదుపాయాల గురించి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సునీతతో పాటు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ భవనానికి మరమ్మతులు చేయించాలని, సదుపాయాలు కల్పించాలని వైద్యులు కోరగా, ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్‌ను కోరారు. డీఎంహెచ్‌వో లలితాదేవి, రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి

డీఎంహెచ్‌వో లలితాదేవి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో లలితాదేవి

దామెర, అక్టోబర్ 24 : మండలంలోని ఓగులాపురం పవర్‌గ్రిడ్‌లో డిప్యూటీ జనరల్ మేనేజర్ సమ్మయ్య ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్‌క్యాంపు గురువారం జరిగింది. పవర్‌గ్రిడ్‌లో పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఎంహెచ్‌వో లలితాదేవి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ప్రతి ఉద్యోగి విధులు, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్డియాలజిస్ట్ రామ్‌రెడ్డి, జనరల్ ఫిజీషియన్ ఆశాలత, ఆర్థోపెడిక్ లక్ష్మణ్, పీడియాట్రీషియన్ సృజన, వైద్యులు పద్మశ్రీ, రుబీనా, మహేంద్ర, మంజుల, పీహెచ్ఎన్ లీల, హెచ్ఈవో అశోక్‌బాబు, సూపర్‌వైజర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch I issue the following notice to general public. My client intends to grant to loan to title Chidurala Rajitha. W/o. Anandam, Age: 43 years, Occ: House hold, R/o. Mulkanoor village Bheemadevarapally mandal of Karimnagar dist.(Presently now Hanamakonda dist) by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 3 days from the date of this notice other wise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Bheemadevarapally village the survey number 192/1, to an extent of 150.00 Square yards or 125.40 Square meters, within the boundaries
East: Plot of Vendor,
West: Plot of Vendor,
North: Road leads to Hanamakonda to Siddipeta,
South: 15 feets Road,
Is situated at Bheemadevarapally village and mandal of Karimnagar dist (Now presently Hanamakonda dist)
Date: 24-10-2024

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

జిల్లా ఓటర్లు 3,65,832 మంది

జిల్లా ఓటర్లు 3,65,832 మంది ఉన్నట్లు అధికారులు ఇప్పటికే లెక్క తేల్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో వినియోగించిన అసెంబ్లీ నియోజకవర్గాల వారీ ఎన్నికల జాబితా ఆధారంగా గ్రామ పంచాయతీల్లో వార్డులవారీగా తుది ఓటరు జాబితాను రూపొందించి విడుదల చేశారు. దాని ప్రకారం జిల్లాలోని 12 గ్రామీణ మండలాల పరిధిలో 210 గ్రామ పంచాయతీల్లోని 1,886 వార్డుల్లో మొత్తం 3,65,832 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,78, 824, మహిళలు 1,87,006, ఇతరులు ఇద్దరు ఉన్నట్లు వెల్లడించారు. వార్డుకు ఒక బ్యాలెట్ బాక్సుతోపాటు అదనంగా 20 శాతం బాక్సులను అందుబాటులో ఉంచినట్లు పీఆర్ అధికారులు తెలిపారు. ఒకే కుటుంబ సభ్యులు ఒకే వార్డులో (పోలింగ్ స్టేషన్‌లో) వచ్చేలా జాబితా సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా హనుమకొండ జిల్లాలోని 210 గ్రామ పంచాయతీలు వర్ధన్నపేట, స్టేషన్ ఘన్‌పూర్, హుస్నాబాద్, హుజురాబాద్, పర్కాల, భూపాలపల్లి ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్నాయి.

ఎన్నికల సామగ్రిని స్టోర్ రూంలో భద్రపరుస్తున్న సిబ్బంది

పల్లెపోరుకు ఏర్పాట్లు ముమ్మరం

- జిల్లాకు చేరుతున్న ఎన్నికల సామగ్రి
- జిల్లాలో ఓటర్లు 3,65,832
- 210 జీపీలు.. 1,886 వార్డులు
- పనుల్లో నిమగ్నమైన అధికారులు

మండలాలవారీగా ఓటర్ల వివరాలు

మండలం	జీపీలు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
ఆత్మకూర్	16	13758	14565	--	28323
భీమదేవరపల్లి	25	19993	20819	--	40812
దామెర	14	10473	11138	--	21609
ధర్మసాగర్	19	18372	19230	--	37602
ఎల్కతుర్తి	20	15696	16343	--	32039
హసన్‌పర్తి	15	11485	11917	01	23403
ఐనవోలు	17	16736	17372	01	34109
కమలాపూర్	24	27016	28494	--	55510
నడికుడా	14	13434	14108	--	27542
పరకాల	10	7261	7713	--	14974
శాయంపేట	24	16581	17153	--	33734
వేలేర్	12	8019	8156	--	16175
మొత్తం	210	178824	187006	02	365832

హనుమకొండ, అక్టోబర్ 24: రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సైతం ఎన్నికలకు సంబంధించిన పనులను ముమ్మరం చేసింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటికే వార్డుల వారీగా ఓటరు జాబితాను సిద్ధం చేయగా పంచాయతీరాజ్ అధికారులు తాజాగా బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల సామగ్రి, ఏర్పాట్లపై దృష్టిసారించారు. ఫిబ్రవరిలో పంచాయతీల పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఎన్నికల సామగ్రి విడతల వారీగా జిల్లాకు చేరుతోందని పంచాయతీరాజ్ అధికారులు తెలిపారు. బ్యా లెట్ బాక్సుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నారు. కావాల్సిన అంచనా బడ్జెట్ ఇప్పటికే రూపొందించి ఉన్నతాధికారులకు పంపారు. జిల్లాకు చేరిన సామగ్రి, బ్యాలెట్ బాక్సులను గోదాంలలో భద్రపరిచారు. గతంలో మాదిరిగా ఈ సారి కూడా మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.

జిల్లాకు చేరుతున్న ఎన్నికల సామగ్రి

జిల్లాలోని 12 మండలాల పరిధిలోని 210 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఎన్నికల నిర్వహణ పనుల్లో వేగం పెంచారు. ఎన్నికల సిబ్బంది వినియోగించే మాడ్యుల్స్, శిక్షణకు అవసరమయ్యే పుస్తకాలు, వివిధ రకాల ఫారాలు, సామగ్రిని ఇప్పటికే దశలవారీగా జిల్లా పంచాయతీ కార్యాలయానికి చేరుతుండగా, స్టోర్ రూముల్లో భద్రపరిచినట్లు పంచాయతీరాజ్ అధికారులు తెలిపారు. అవసరమైన బ్యాలెట్ బాక్స్‌లను సైతం గోదాంలలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. ఎప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తున్నారు.

ఎంపీడీవో ఆఫీసు మరమ్మతులకు రూ.5 లక్షల మంజూరు

ంపీడీవో కార్యాలయంలో మొదలైన స్లాబ్ మరమ్మతులు

ఐనవోలు, అక్టోబర్ 24 : మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో తాత్కాలికంగా ఏర్పాటుకానున్న ఎంపీడీవో కార్యాలయ మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. ఈ నెల 22న 'సామగ్రి సరే.. మరమ్మతులకు నిధులెక్కడా..?' అనే శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో వార్త ప్రచురితమైంది. దీంతో స్పందించిన కలెక్టర్ ప్రావీణ్య బుధవారం తన ప్రత్యేక నిధుల నుంచి ఎంపీడీవో కార్యాలయం మరమ్మతులకు రూ.5 లక్షల మంజూరు చేసినట్లు ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు కాంట్రాక్టర్ గురువారం స్లాబ్ ఫ్లోరింగ్, గోడల పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఎలక్ట్రిసిటీ పనులు కావాల్సి ఉన్నదన్నారు.

కిట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

రూ.14లక్షల ప్యాకేజీతో ఇద్దరికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు

14లక్షల ప్యాకేజీతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల బృందం

హసన్‌పర్తి, అక్టోబర్ 24 : కిట్స్ కాలేజీ నుంచి ఇద్దరు విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు తెలిపారు. బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న పున్నం ఆకాశ్ (సీఎస్ఈ), మామిడి రాకేశ్ (సీఎస్ఎం)లు ఒరాకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో సంవత్సరానికి రూ.14లక్షల జీతంతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని కళాశాల యాజమాన్యం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి, కిట్స్ వరంగల్ కోశాధికారి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సతీశ్‌బాబు, సీఎస్ఈ విభాగ అధిపతి నిరంజన్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, అక్టోబర్ 24 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేయూసీ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 10గంటల వరకు కిషన్‌పుర, నక్కలగుట్ట సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9.30 నుంచి 11గంటల వరకు వినాయకనగర్, భవానీనగర్, గోకుల్‌నగర్, అశోకకాలనీ, రాంనగర్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, బాలసముద్రం, నక్కలగుట్ట ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలి

ఐనవోలు, అక్టోబర్ 24 : మండలంలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య, మండల నాయకుడు మడిగ నాగరాజు ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని లింగమోరిగూడెం, ముల్కలగూడెం, రాంనగర్, రెడ్డిపాలెం, వనమాలకనపర్తి గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలన్నారు.

ఐటీఐలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 24 : హనుమకొండలోని ప్రభుత్వ ఐటీఐలో ఈ విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం ఈ నెల 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సక్రు ఒక ప్రకటనలో తెలిపారు. iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో నిజ ధ్రువీకరణ పత్రాల ఆధారాలతో 7వ దఫా వాక్‌ఇన్ అడ్మిషన్ల రిజిస్ట్రేషన్‌కు 30వ తేదీ 3 గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని, రోజువారీ ఆన్‌లైన్ మెరిట్ ప్రాతిపదికన మాత్రమే సీట్లు కేటాయిస్తామన్నారు.

డీఎస్‌పీ మహా సమ్మేళనం కరపత్రాల ఆవిష్కరణ

ఆత్మకూరు, అక్టోబర్ 24 : ఆత్మకూరులో ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్‌పీ) కార్యకర్తల సమ్మేళనం కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదం రవి మాట్లాడుతూ.. తెలంగాణలో 90 శాతం ఉన్న అణగారిన వర్గాలకు ప్రభుత్వం ఉచిత విద్య, వైద్యం, భూమి, ఇళ్లు, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే నవంబర్ 3న హైదరాబాద్‌లో జరిగే 'ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల సమ్మేళనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సలీంపాషా, నాయకులు పరికి శివ, పెరుమాండ్ల శ్రీనివాస్, సైలానీబాబా పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీల విజేతలు యోహాన్, యశ్విజైన్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 23 : తెలంగాణ చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-15 బాలబాలికల రాష్ట్రస్థాయి చదరంగ పోటీల్లో విజేతలుగా యోహాన్, యశ్విజైన్ నిలిచారు. అలాగే బాలుర విభాగం నుంచి ప్రణయ్ ఆకుల, శ్రీరామ అంజనీ కుమార్, చల్లా సహర్ష, బాలికల విభాగం నుంచి గాదె శరణ్య, సహస్ర సముద్రాల, బోనాల శ్రీలాస్య ఉన్నట్లు నిర్వహణ కార్యదర్శి కన్నా తెలిపారు.

విష జ్వరంతో ఆర్టీసీ బస్సులో మహిళ మృతి

కమలాపూర్, అక్టోబర్ 24 : మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన అంకిల్ల కవిత(36) విషజ్వరంతో ఆర్టీసీ బస్సులో గురువారం మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కవిత జ్వరంతో బాధపడుతుండడంతో మూడు రోజుల క్రితం చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యం చేయించుకుని తిరిగి స్వగ్రామానికి భర్త కుమారస్వామితో ఆర్టీసీ బస్సులో బయలుదేరారు. గూడూరు గ్రామం వద్దకు రాగానే చెమటలు పట్టి స్పృహ కోల్పోయింది. నిద్రపోయి ఉండవచ్చునుకున్న భర్త వంగపల్లి రావడంతో కిందకు దిగేందుకు లేపడంతో లేవలేదు. బస్సులో కూర్చున్న సీటులోనే చనిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మడికొండ, అక్టోబర్ 24 : మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమ్మవారిపేట గ్రామ శివారులోని వెలిశాల రాజేశ్‌కు చెందిన కోళ్ల ఫారంలో అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని మడికొండ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా పట్టుకున్నారు. రూ.45 వేలు విలువైన 18 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుని నిందితుడు రాజేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజబాబు తెలిపారు.

మాదిగల ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి

దామెర, అక్టోబర్ 24 : ఈ నెల 26వ తేదీన జరిగే మాదిగల ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు గోవిందు రవికుమార్ గురువారం పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని విమర్శించారు. సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

లైంగిక వేధింపుల కేసులో డీసీపీ విచారణ

కాజీపేట, అక్టోబర్ 24: మల్టీ జోన్ (వీఆర్)లో ఉన్న ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌పై నమోదైన పోక్సో కేసులో గురువారం డీసీపీ విచారణ చేపట్టారు. కాజీపేట పరిధిలోని అపార్ట్‌మెంట్‌లో సదరు సీఐ కుటుంబంతో నివాసముంటుండగా, ఆయన కూతురు స్నేహితురాలు(మైనర్) కుటుంబం కూడా అదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నది. ఈ నెల 9న సీఐ బాలికను లైంగికంగా వేధించినట్లు బాధితురాలు తల్లిదండ్రులకు చెప్పగా, వారు మంగళవారం స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ రవికుమార్‌పై పోక్సో కేసు నమోదు చేశారు. డీసీపీ షేక్ సలీమాను సీపీ విచారణకు ఆదేశించగా, ఆమె గురువారం అపార్ట్‌మెంట్‌కు వెళ్లి అందులోని సీసీ పుటేజీలను పరిశీలించింది. సీఐ రవికుమార్, బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంది. కాగా, సీఐ, బాలిక కుటుంబ సభ్యులు రాజీ పడినట్లు తెలుస్తున్నది.

కాజీపేటను రైల్వే డివిజన్‌గా అప్‌గ్రేడ్ చేయాలి

రైల్ నిలయంలో జీఎం ఏకే జైన్‌తో ఎంపీ కావ్య

జిల్లా రైల్వే సమస్యలను జీఎం ఏకే జైన్ దృష్టికి తీసుకెళ్తున్న వరంగల్ ఎంపీ కడియం కావ్య

కాజీపేట, అక్టోబర్ 24 : కాజీపేట జంక్షన్‌ను రైల్వే డివిజన్‌గా అప్‌గ్రేడ్ చేయాలని రైల్వే బోర్డు, రైల్వే మంత్రికి ప్రతిపాదనలు పంపాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను వరంగల్ ఎంపీ కడియం కావ్య కోరారు. సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని తెలంగాణ, కర్ణాటక, ఏపీ ఎంపీలతో సమావేశం నిర్వహించారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయించాలని, కొత్త ప్రాజెక్టులు, కొత్త రైల్వే లైన్లు, పుట్ ఓవర్ బ్రిడ్జిలు తదితర అంశాలను రైల్వే అధికారుల దృష్టికి ఎంపీ కావ్య తీసుకెళ్లారు. నష్కల్- చింతలపల్లి గూడ్స్ బైపాస్ లైన్ నిర్మాణంపై పునరాలోచన చేయాలని, ఈ కొత్త రైలు మార్గం ప్రతిపాదనలపై రైతుల నుంచి వ్యతిరేకత వస్తున్నదన్నారు. కాజీపేట రైల్వే దవాఖానలో అన్ని వసతులు కల్పిస్తూ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా అప్ గ్రేడ్ చేయాలని, కాజీపేట రైల్వే స్టేషన్‌లో అదనపు ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేయాలని, బస్టాండ్ కోసం రైల్వే స్థలాన్ని కేటాయించాలని రైల్వే జీఎంను కోరామని ఎంపీ పేర్కొన్నారు.

పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

ఆత్మకూరు, అక్టోబర్ 24 : అగ్రంపహాడ్ గ్రామానికి చెందిన జక్కుల కుమారస్వామి(64) గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. కుమారస్వామి ఈ నెల 23న కడుపునొప్పి తీవ్రం కావడంతో బాధ భరించలేక ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు 108 అంబులెన్స్‌లో ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి తొర్రూరులోని సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ కుమారస్వామి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

'వీసీల నియామకాల్లో పద్మశాలీలకు అన్యాయం'

వరంగల్, అక్టోబర్ 24 : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన విశ్వవిద్యాయాలకు వీసీల నియామకాల్లో పద్మశాలీ కులస్తులకు అన్యాయం జరిగిందని జిల్లా పద్మశాలీ ఉద్యోగుల సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో మంది పద్మశాలీ ప్రొఫెసర్లు వీసీల కోసం దరఖాస్తులు చేసుకున్నా ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందని తెలిపారు. 18 చేనేత కులాల వారు రాష్ట్ర జనాభాలో 16 శాతం ఉన్నా ప్రాధాన్యం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెద్ద కులాల వారికి పెద్ద పీట వేసిందని ఆరోపించారు.

అభివృద్ధి నిరంతర ప్రక్రియ

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

హనుమకొండ, అక్టోబర్ 24 : అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని 59వ డివిజన్ ఇందిరానగర్, స్నేహనగర్‌లో రూ.66లక్షలతో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైన్స్, మోరీ నిర్మాణం, 49వ డివిజన్‌లోని సాయి కాలనీలో రూ.6లక్షలతో అంతర్గత రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి వరంగల్ నగరాభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేశారన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతాక్రమంలో పనులను చేస్తున్నామన్నారు. నూతన రోడ్ల కోసం నిధులు మంజూరుకు కృషి చేస్తున్నానని, కాజీపేట బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం రూ.11కోట్లు విడుదల చేసిందన్నారారు. నల్లాలు, సైడ్ డ్రైన్‌లు, వరద ముంపు నివారణకు డీపీఆర్ (డైరెక్ట్ ప్రాజెక్ట్ రిపోర్ట్) టెండ ర్ పక్రియ జరిగిందన్నారు. ఈ నెలాఖరు వరకు కాజీపేట బ్రిడ్జి నిర్మాణ పనులు పునఃప్రారంభం కానున్నాయని తెలిపారు. కార్యక్రమాల్లో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, కార్పొరేటర్ గుజ్జుల వసంత, రవికిరణ్, దీపక్, సుగుణ, రాజమల్లరెడ్డి, సుధాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

రీజినల్ స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికైన విద్యార్థికి అభినందనలు..

కాజీపేట : రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి హెచ్ఐవీ/ఎయిడ్స్ క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి రీజినల్ స్థాయి పోటీలకు ఎంపికైన కాజీపేట జాగీర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కరీముల్లాను ఎమ్మెల్యే నాయిని సన్మానించారు. కార్పొరేటర్ షాహ్తాజీ బేగం, విజయశ్రీ రజాలీ, మాజీ కార్పొరేటర్ అబూబక్కర్, పుర ప్రముఖులు రాజమోహన్, ప్రధానోపాధ్యాయుడు స్వామి పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి యువత కృషి చేయాలి

మాట్లాడుతున్న వెంకన్న

హనుమకొండ, అక్టోబర్ 24 : గ్రామాల అభివృద్ధికి యువత కృషి చేయాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న అన్నారు. సుబేదారిలోని అసుంత భవన్‌లో ఇండియన్ సోషల్ ఇన్‌స్టిట్యూషన్ బెంగళూరు సహకారంతో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కోఆర్డినేటర్ కరుణారావు ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ, లోడీ, రికార్డు, సిరి ఎన్జీవోలు సంయుక్తంగా వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాల యువతకు 'ప్రజాస్వామ్యం, పౌరసత్వం- గ్రామీణ అభివృద్ధిలో యువత పాత్ర' అనే అంశంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఇండియన్ సోషల్ ఇన్‌స్టిట్యూషన్ కో ఆర్డినేటర్ కర్ణారావు, మై ఛాయిస్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ క్రాంతి, ఆర్ట్స్ కాలేజీ అసిస్టెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ చంద్రమౌళి రిసోర్స్‌పర్సన్లుగా శిక్షణ ఇచ్చారు. ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఫీల్డ్ కో ఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, లోడీ ఎన్జీవో ప్రాజెక్టు కోఆర్డినేటర్ వీరబాబు, రికార్డు ఎన్జీవో కోఆర్డినేటర్ సురేశ్ కుమార్, కవిత, సిరి ఎన్జీవో సెక్రటరీ పరికి సుధాకర్ పాల్గొన్నారు.

హక్కులకు భంగం కలిస్తే కఠిన చర్యలు

ముస్త్యాలపల్లిలో ప్రజలకు కౌన్సెలింగ్ చేస్తున్న సీఐ రంజిత్‌రావు

దామెర, అక్టోబర్ 24 : మండలంలోని ముస్త్యాలపల్లిలో ఇటీవల జరుగుతున్న వరుస గొడవలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు అన్నారు. గురువారం ముస్త్యాలపల్లి గ్రామాన్ని సందర్శించి భూ తగాదాలు, ఇతర గొడవలపై ప్రజలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రజల హక్కులకు భంగం కలిగించేవారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల గ్రామానికి చెందిన కొందరు గొడవలు సృష్టించారని, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన చిలివరు రాజేందర్ దసరా రోజు చేసిన గొడవ దృష్ట్యా అతడిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట గురువారం బైండోవర్ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై కొంక అశోక్ పాల్గొన